విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 02, మే 2025

చిరు జల్లులకే చిత్తడి.. చిత్తడి

- కుంటను తలపిస్తున్న జాతీయ రహదారి
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండల కేంద్రంలో 544డి జాతీయ రహదారి మోస్తరు వర్షానికే జలమయమై కుంటను తలపిస్తున్నది. కొలిమిగుండ్లలో జాతీయ రహదారి గత నెల 27, 30 తేదీ కురిసిన మోస్తారు జల్లులకే నీటి కుంటగా మారింది. ఎస్బిఐ, ఏపీజీబీ, పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా రహదారిపై వర్షపు నీరు మోకాళ్ళ లోతు నిలవడంతో వాహన దారులు ముఖ్యంగా ద్విచక్ర దారులు, త్రీ వీలర్ ఆటో వాహనదారులు తీవ్రఇక్కట్లు పడ్డారు. జాతీయ రహదారిలో భాగంగా మండల కేంద్రంలో తేరు మిద్దె నుండి ఏపీజీబీ సమీపం వరకు ఇరువైపులా నాలుగు వరుసల సిసి రోడ్డును నిర్మించిన మిగిలిన రహదారి రెండు వరుసలుగా ఉన్నది. అంతేకాకుండా రహదారికి ఒకవైపు మాత్రమే డ్రైనేజీ కాలువ ఉండి మరోవైపు మాత్రం కాలువ ఏర్పాటు చేయలేదు. రహదారి లోతట్టుగా ఉండడంతో పై ప్రాంతంలో పడిన వర్షపు నీరు అంతా అక్కడికి చేరి కుంటను తలపిస్తున్నది. ఎస్బిఐ వైపు ఎగువుగా ఉండడం మరోవైపు పోలీస్ క్వార్టర్స్ వైపు ప్రహరీ గోడ ఉండడంతో వర్షపు నీరు వెళ్లే దారి లేక ప్రధాన రహదారిపైనే నిలిచిపోతున్నది. దీంతో వాహనదారులు రహదారిపై నిలిచిన నీటిలోనే వెళ్తూ అష్ట కష్టాలు పడుతున్నారు. భారీ వాహనాల రాకపోకలతో నీటి తుంపర్లు మీద పడుతుండడంతో ఆవేదన చెందుతు న్నారు. రాబోయే వర్షా కాలంలో మరిన్ని కష్టాలు ఎదుర్కో వాలని వాహనదారులు ఆందోళన చెందుతు న్నారు. అక్కడే ఎస్బిఐ, ఏపీజీబీ, పోలీస్ స్టేషన్, వైసీపీ కార్యాలయం ఉండడంతో ప్రజలతో రద్దీగా ఉంటుంది. ఇప్పటికైనా జాతీయ రహదారి అధికారులు రహదారికి మరోవైపు డ్రైనేజీ కాలువ ఏర్పాటు చేయడం లేదా, గతంలో మాదిరిగా పోలీస్ క్వార్టర్స్ స్థలంలో నుండి వర్షపు నీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దాం -ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-డోన్: మతోన్మాదాన్ని వ్యతిరేకెంచి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుని, కార్మికహక్కులను, చట్టాలను రక్షించుకుందామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుకె.రామాంజనేయులు అన్నారు. గురువారం 139వ మేడే వేడుకలు డోన్ పట్టణంలోనిపాత బస్టాండు హమాలికట్టా దగ్గర ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత ఏఐటీయూసీ నియోజవర్గ అధ్యక్షులు అన్వర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ రామాంజనేయులు హాజరై ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి లక్ష్మీనారాయణ, సీపీఐ మండల కార్యదర్శి బి.నారాయణ, పట్టణ కార్యదర్శి మోటా రాముడు, పట్టణ సహాయ కార్యదర్శి ఎన్.కె రామ్మోహన్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి అబ్బాసు, ఆటో యూనియన్ నాయకులు వెంకటేశు, చేతి వృత్తిదారుల సమైక్య జిల్లా కార్యదర్శి రామ్మోహన్, అఖిల భారత యువజన సమైక్య నంద్యాల జిల్లా అధ్యక్షులు రణత్తు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతాపు, మేస్త్రిలు భాస్కర్, కృష్ణా, మెకానిక్ యూనియన్ నాయకులు రమణ, రామిరెడ్డి, కార్మిక అనుబంధ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు..

మూర్ఛ రోగంతో యువతి మృతి

విశాలాంధ్ర - చాగలమర్రి: పట్టణంలోని పెద్దమకానం వీధికి చెందిన గులాం సోనియా (26) అనే అవివాహిత యువతి మూర్ఛతో మృతి చెందినట్లు తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు పట్టణానికి చెందిన మహబూబ్‌భాష అనే వ్యక్తికి కుమారుడు,కుమార్తె కలరు. కుమార్తె సోనియా గత కొద్ది కాలంగా మూర్ఛ రోగంతో బాధపడు తుండే దన్నారు. గత రాత్రి నిద్రిస్తున్న సమయంలో మూర్ఛ వచ్చి స్పృహ కోల్పోయిందన్నారు. కేరళ వైద్యశాలకు తరలించేసరికి మృతి చెందిం దన్నారు. ఇలా ఉండగా నిజంగా మూర్ఛ రోగంతో మృతి చెందిందా లేదా ఇతర కారణాల చేత ఆత్మహత్యకు పాల్పండిందా అనేది శవ పంచనామ అనంతరం తెలుస్తుందని ఎస్ఐ తెలిపారు.

అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం : మంత్రి

విశాలాంధ్ర-బనగానపల్లె : నియోజకవర్గం వ్యాప్తంగా అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గ వ్యాప్తంగా 500 ఎకరాల్లో వరి, 100 ఎకరాలకు పైగా జొన్న పంట నష్టం వాటిల్లిందన్నారు. హార్టికల్చర్ సంబంధించిన పంట నష్టంపై నివేదిక ఇవ్వవలసిందిగా వ్యవసాయ అధికారులను ఆదే శించారు. కరెంటు స్తంభాలు పెద్ద ఎత్తున నేలొకరిగాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారు.

మజ్జిగ పంపిణీ చేసిన టీవీ టెక్నీషియన్స్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : గురువారం మే డే సందర్భంగా స్థానిక శ్రీనివాస్ సెంటర్ నందు వేసవి నుండి ఉపసమానం కోసం మజ్జిగను నంద్యాల టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ సభ్యులు పంపిణి చేసారు.మే డే సందర్భంగా ముఖ్య అతిథిగా మంత్రివర్యులు ఫరూక్ ను ఆహ్వానించి వేసవి దృష్టా వివిధ పనులు మీద నంద్యాలకి వచ్చే ప్రజలకు సూర్యుడి నుండి ఉపసమానం కోసం మజ్జిగ పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యదర్శి శివ యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగా రాష్ట్ర యూనియన్ ఆదేశాలు మేర మజ్జిగ పంపిణి నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే మారుతున్న టెక్నాలజీ అనుకూలంగా ప్రత్యేక శిక్షణ తరగతులు మా టీవీ టెక్నీషియన్లకు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కన్నయ్య, కోశాధికారి వెంకటేశ్వర రెడ్డి, నంద్యాల యూనియన్ అధ్యక్షులు జయపాల్, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా, కార్యదర్శి శివ యాదవ్, కోశాధికారి వీర రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎల్లా గౌడ్,కిషోర్ కుమార్, కరీముల్లా, గోకరి, రహీమ్ బేగ్ సభ్యులు పాల్గొన్నారు.

తలసేమియా బాలుడికి సహాయం

విశాలాంధ్ర-అవుకు: మండలంలోని సుంకేసుల గ్రామానికి చెందిన పారే పెద్ద నారాయణ స్వామి కుమారుడు వెంకట ఉమా కృతిక్ అనే నాలుగేళ్ల బాలుడు తల సేమియా వ్యాధితో ఇబ్బందులు పడేవారు.ఈ వ్యాధిని నయం చేయుటకు 25 లక్షల మేర ఖర్చవుతుందని బెంగ ఊరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స చేపించాలని నిర్ణహించు కున్నారు. అంతా మొత్తం చెల్లించే స్తోమత లేకపోవడంతో తల్లిదండ్రులు టిడిపి సీనియర్ నాయకులు గూడాల మురళీధర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డిల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే గూడాల సోదరులు పెద్ద మొత్తాన్ని ఇప్పించాలనే ఉద్దేశంతో నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరితో మాట్లాడి ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ కింద 14లక్షల మొత్తాన్ని మంజూరు చేయించారు. ఈ మొతాన్ని ఎంపీ శబరి బాధితుల తల్లిదండ్రులకు గురువారం అంద జేశారు. ఈ మేరకు బాలుడి తల్లిదండ్రులు ఎంపీ శబరికి, గూడాల సోదరులకు రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.

సబ్ కోర్టు మంజూరు చేయాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: బనగానపల్లె, కోయిలకుంట్ల కోర్టు పరిధిలో సబ్ కోర్టు మంజూరు చేయాలని గురువారం బనగానపల్లె కోర్టు బార్ అసోసియేషన్ కార్యనిర్వాహకవర్గం జిల్లా ప్రధాన న్యాయమూర్తికి విన్నవించారు. అనంతరం బనగానపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాజా హుస్సేన్ విలేకరులతో మాట్లాడుతూ బనగానపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు పరిధిలో కేసుల పెండింగ్ ఎక్కువగా ఉందని ఇందుకుగాను కోవెలకుంట్ల, బనగానపల్లె కోర్టులకు సంబంధించి సబ్ కోర్టు మంజూరు చేయాలని, కోర్టు భవనం శిథిలావస్థకు చేరుకుందని సుమారు 120 సంవత్సరాల క్రితం అలనాటి నవాబుల కాలం నాటి భవనం లో కోర్టు నిర్వహిస్తున్నారని నూతన కోర్టు మంజూరుకు ఉన్నత న్యాయస్థానానికి ప్రతిపాదనలు పంపేందుకు సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు శ్రీనివాసమూర్తి ,భాస్కర్, జాకీర్ హుస్సేన్, ఎస్ఎండి అల్లావుద్దీన్ ,ఎస్ఎండి రఫీ, ఎం రఘురాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కుల సాధనకై ఐక్య పోరాటాలకు సిద్ధం కండి

నంద్యాల అర్బన్ పరిధిలో..

బనగానపల్లెలో..

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్: పట్టణంలో 139వ మే డే సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 25 సెంటర్లలో పతాకావిష్కరణ చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ శానిటేషన్ కార్మికుల జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, మున్సిపల్ పర్మినెంట్ వర్కర్స్ యూనియన్ జెండాను మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా ఎగురవేశారు. ఆర్టీసీ స్వీపర్స్ యూనియన్, సంజీవ నగర్ గేట్ ఆటో స్టాండ్ యూనియన్ ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పి.సుంకయ్య, ట్రాలీ ఆటో వర్కర్స్ యూనియన్ జెండా ఉమ్మడి జిల్లా ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి.మురళీధర్, షావెంజర్స్ యూనియన్ జండా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు కె.ప్రసాద్, బొమ్మల సత్రం ఆటో యూనియన్ జెండా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి.నాగరాముడు, ఒంటెద్దు బండ్ల యూనియన్ జండా ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు, కేశవరెడ్డి స్కూల్ ఆటో యూనియన్ జెండా ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు, దేవ నగర్ మసీదు సెంటర్ ఆటో స్టాండ్ జెండా సీనియర్ కామ్రేడ్ సలాం ఖాన్, మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జెండా పి.సుశీలమ్మ ఎగరవేయడం జరిగింది. మిగతా సెంటర్లలో ఆ ప్రాంత యూనియన్ అధ్యక్షులతో పతావిష్కరణ గావించడం జరిగింది. అనంతరం మున్సిపల్ కార్మికులతో మున్సిపల్ కార్యాలయం నుండి సంజీవ నగర్ గేట్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ దాని అనుబంధ సంఘాల నాయకులు సుబ్బరాయుడు, రంజిత్, ప్రతాప్, శివరాముడు, ఓబులేసు, మస్తాన్, మద్దయ్య, దానం, ఆర్ఎస్ రావు, సుంకన్న, రమేష్, అనంతయ్య, గులాబ్, తులసమ్మ, సింహాద్రి ప్రసాద్, శ్యాంప్రసాద్, సుబ్బరాయుడు, రాజు తదితరులు పాల్గొన్నారు.

జూపాడు బంగ్లా: దేశంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా కార్మిక హక్కుల రక్షణకై మేడే స్ఫూర్తితో ఉద్యమిస్తామని, అమరవీరుల త్యాగాల రక్త తర్పణం తో ఏర్పడిన ఎర్రజెండా సాక్షిగా పోరాటం కొనసాగిస్తామని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు తెలిపారు. గురువారం 135వ మే డే దినోత్సవాన్ని పురస్కరించుకొని సీపీఐ మండల కార్యాలయం దగ్గర ఏఐటీయుసీ సీనియర్ నాయకులు శ్రీరాములు జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మక్బూల్ బాషా, శ్రీనివాసులు,మధు, రాజు పాల్గొన్నారు.

నందికొట్కూరులో..

బేతంచర్ల : పట్టణంలోని స్థానిక శేష రెడ్డి సర్కిల్ నుండి పాత బస్టాండ్ వరకు మే డే సంధ్బంగా మండల కార్యదర్శి యాన్న భార్గవ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పాల్గొన్న సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగ నాయుడు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సుంకయ్యలు మాట్లాడుతూ కార్మికులకు తక్షణమే రూ.35 వేల వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షదు ఉదయ్, ఎస్సియూ జిల్లా అధ్యక్షుదు అజం బేగ్,సీపీఐ సహాయ కార్యదర్శులు తిరుమలేశు, దస్తగిరి, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీకర్, ధనుంజయ, ఎల్ల కృష్ణ, నాగేంద్ర, సాయి, రాజేష్, ప్రసాద్, సురేష్, రాజ వంశీ, మధు, దుస్వాంత్, చంటి, నాయకులు రాముడు,సూర్యచంద్ర, హిమ్మని బాలస్వామి, యెల్, సామేలు పాల్గొన్నారు.

ఆత్మకూరు రూరల్ పరిధిలో..

మహానందిలో..

రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

పాణ్యంలో..

అవుకులో..

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ: రాష్ట్రము అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ అన్నారు. పట్టణంలోని బొరుగుల బట్టీ వీధిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట తప్పకుండా ఒకటవ తారీఖునే పింఛన్లు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది టిడిపి ప్రభుత్వమేనన్నారు. వైసిపి పాలనలో రాజధాని ఎక్కడ అంటే చెప్పలేని విధంగా ఉన్న సమయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్రం మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. రెండో తేదీ ప్రధానమ మంత్రి మోడీ అమరావతికి వస్తున్నారని, అమరావతిని అభివృద్ధి చేసేందుకు కేంద్రమే వస్తోందంటే ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం ఎంత మంచి ప్రభుత్వమో మీరే అర్థం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్ బాబు, కౌన్సిలర్ పసల భారతి, నాయకులు రామాచారి తదితరులు పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక ఉరుసు మహోత్సవాలు

విశాలాంధ్ర - చాగలమర్రి : గ్రామాలలో ఉరుసు మహోత్సవాలు మత సామరస్యానికి ప్రతీక అని ఆళ్ళగడ్డ నియోజకవర్గ తెలుగు యువత నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి తెలిపారు. మండలం లోని గొడిగనూరు గ్రామంలో శ్రీశ్రీ హజరత్ దస్తగిరి స్వామీ ఉరుసు మహోత్సవంకు గురువారం హాజరయ్యారు. ఉరుసు మహోత్సవానికి హాజరైన భూమాకు టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దస్తగిరి స్వామీ దర్గా వద్దకు ఊరేగింపుగా వెళ్ళి ఆయన ప్రత్యేక పాతేహాలు చేసారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు శేఖర్‌రెడ్డి, సూర్యనారాయణ, జేసీబి ప్రతాప్‌రెడ్డి, రామసుబ్బయ్య, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

మందులు, ఎరువులు నియంత్రణపై శిక్షణ

విశాలాంధ్ర - వెలుగోడు: వెలుగోడు స్థానిక రైతు సేవా కేంద్రం నందు మండల అధికృత డీలర్లకు ఏడి ఆంజనేయ, ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం విత్తన పురుగుమందుల, ఎరువుల నియంత్రణ చట్టాలపై అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతించిన విత్తనాలు ఎరువులు పురుగుల మందులు మాత్రమే అమ్మకాలు జరపాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా బ్యాచ్ నెంబరు, ఎక్స్పైరీ డేట్, కంపెనీ పేరు నమోదు చేసిన బిల్లులను ఇవ్వాలని తెలిపారు. స్టాక్ రిజిస్టర్లు బిల్ పుస్తకాలను చట్టబద్ధంగా నిర్వహించాలని, నకిలీ లేదా లూజ్ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని డీలర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి, మండల అధికృత డీలర్లు పాల్గొన్నారు.

విద్యుత్ ఏఈగా బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర - పాణ్యం: పాణ్యం మండల నూతన విద్యుత్ ఏఈగా మధుసూదన్ యాదవ్ గురువారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బదిలీల్లో భాగంగా సంజాముల మండలం నుండి పాణ్యంకు బదిలీ కావడం జరిగిందన్నారు. గతంలో పాణ్యంలో సబ్ ఇంజనీర్గా పనిచేయడం జరిగిందన్నారు. మండలంలో ఏవైనా విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. రైతులకు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి, బాధ్యతగా విద్యుత్తును అందజేయడం జరుగుతుందన్నారు.

పంట నష్టం పరిశీలన

విశాలాంధ్ర-అవుకు: మండలంలో గాలివాన బీభత్సానికి నేలకొరిగిన పంటలను కోవెలకుంట్ల వ్యవసాయ సంచాలకులు సుధాకర్, మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హక్‌లు గురువారం పరిశీలించారు. మండలంలోని అవుకు, మెట్టుపల్లి గ్రామాలలో వరి,మొక్కజొన్న పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కోవెలకుంట్ల వ్యవసాయ సంచాలకులు సుధాకర్ మాట్లాడుతూ బుధవారం రాత్రి కురిసిన వర్షానికి దాదాపుగా 600 ఎకరాలలో వరి, 60 ఎకరాల మొక్కజొన్న నష్టం వాటిలిందని జిల్లా ఉన్నతాధికారులకు ప్రాథమిక నివేదికను పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన నాయకులు

విశాలాంధ్ర - జూపాడుబంగ్లా : మండలంలోని లింగాపురం గ్రామంలో నూతనంగా మంజూరైన పింఛన్లను గురువారం టిడిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, మురళీధర్ రెడ్డి,నాగిరెడ్డి, అశోక్ లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదల సంక్షేమ అభివృద్ధికి తోడ్పడుతూ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, నాగిరెడ్డి, జి.అశోక్, సామేలు, నాగన్న, ప్రభాకరు, పంచాయతీ కార్యదర్శి శివశంకర్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.4 కోట్ల భూమికి రూ.5 లక్షలల్లోపే పరిహారం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామ పంచాయతీలో 4 కోట్లకు పైగా విలువైన భూమిని కేవలం నాలుగు లక్షల రూ.50 వేల పరిహారం అందించి రాజకీయ నేతల వైఖరి కారణంగా స్వాధీనం చేసుకున్నారని సత్తార్ మల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం అంటూ గ్రామ ప్రజల సౌకర్యం కోసం అని తన భూమిని ఇవ్వాలని భూమికి తగినంత పరిహారం అందజేసి రైతుగా తమకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీ బుట్ట దాఖలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 473, 480, 479/2లో నాలుగు ఎకరాల 55 సెంట్లు విస్తీర్ణం గల అత్యంత విలువైన సాగు భూమి ఉండగా ప్రభుత్వం మూడు ఎకరాలు స్వాధీనం చేసుకొని కేవలం రూ.4.50 లక్షల పరిహారం చెల్లించిందని బరువెక్కిన హృదయంతో సత్తార్ మల్లారెడ్డి వెల్లడించారు. ఎకరా కోటికి 50 లక్షల కు పైగా విలువ చేస్తుందని మూడు ఎకరాలు నాలుగు నుంచి ఐదు కోట్ల రూపాయలు విలువ ఉన్నదని అయితే కేవలం నాలుగున్నర లక్ష మాత్రమే చెల్లించారని ఆనారు. గ్రామ ప్రజల శ్రేయస్సును అభివృద్ధిని ఆకాంక్షించే ఆనాటి పెద్దలు సత్తారు బ్యాంక్ సుబ్బారెడ్డి, పాల శేసి రెడ్డి ఇతర గ్రామ పెద్దలు మిగిలిన డబ్బులు ప్రభుత్వం ద్వారా అందజేపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నేడు కొందరు లాక్కోవడానికి మల్లారెడ్డి అను నాకు హక్కు లేదని చెప్పడం విడ్డూరంగా ఉందని విస్మయం వ్యక్తం చేశారు. కోట్లాది రూపాయల విలువ చేసే భూమిని కోల్పోవడమే కాకుండా ఆనాడు వ్యవసాయ సాగు కోసం వేసుకున్న బోరు సైతం నేడు తనకు దక్కకుండా చేయడానికి రాజకీయ కుట్రలు చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తన మూడు ఎకరాల పొలం ప్రభుత్వం తీసుకున్నప్పటికీ పరిహారంలో మాత్రం తీవ్ర అన్యాయం చేసినందున పై స్థాయి న్యాయస్థానాలను ఆశ్రయించాలనే ఉద్దేశంతో ఉన్నట్లు సత్తార్ మల్లారెడ్డి గారు పేర్కొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, డోన్‌లో

0.S 243 / 2024

Y.B. మద్దమ్మ .... వాది

V/s

P. వెంకట్రాముదు .... ప్రతివాది
@ P. వెంకటరాముదు
బిజినెస్, R/o H. No. 7/458/3,
తారకరామనగర్,
డోన్ టౌన్ & మండలం,
నంద్యాల జిల్లా..

ప్రతివాదికి సమను

పైన తెలిసిన కేసులో పైన తెలిపిన వారిపై పై కోర్టులో 07/05/2025వ తేదీన హాజరు అగుటకు కోర్టు వారు వాయిదా వేసి యున్నారు. కావున మీరు పై తేదీన ఉదయం 10:30 గంటలకు ఖుద్దున గానీ లేదా ఎవరైనా వకీలు ఆ్వరా కానీ హాజరయి ఏవైనా అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోగలరు. లేనియెడల కోర్టు వారు మీ పరోక్షమును పై కేసును తీర్మాణించబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేదీ : 07/05/2025

(కోర్టు వారి ఆదేశాల మేరకు)

J. రవి మోహన్
M. కుమారి
వాదిపరం న్యాయవాదులు
డోన్
సెల్ 9440859827

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, డోన్‌లో

I. A. 343/2024 in 0.S 243/2024

Y.B. మద్దమ్మ......... అర్జీదారు

V/s

P. వెంకట్రాముదు .... రెస్పాండెంట్
@ వెంకటరాముదు, వయస్సు 55,
బిజినెస్, R/o H. No. 7/458/3, తారకరామనగర్,
డోన్ టౌన్, మండలం, నంద్యాల జిల్లా..

నోటీసు

సదరు నెంబర్‌లోని అర్జీదారుడు రెస్పాండెంట్ అయిన మీపై ప్రాంసరి నోటు బాకీని రాబట్టుకొనుటకు గాను మీ యొక్క ఇంటిపై జప్తు కోరి యున్నాడు. ఈ విషయమై మీకు ఆక్షేపణలు ఉన్నయెడల 07/05/2025 తేదీన ఉదయం 10:30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు గానీ, మీ తరపున వకీలు ద్వారా గానీ పై కోర్టు వారితో ఏవైనా అక్షేపణలు ఉంటే తెలియజేయగలరు. అట్లు లేనియెడల సదరు విషయమై మీ పరోక్షంగా విచారించి, తీర్మాణం చేయబడునని తెలియజేయడమైనది.

వాయిదా తేదీ : 07/05/2025

(కోర్టు వారి ఆదేశాల మేరకు)

J. రవి మోహన్
M. కుమారి
అర్జీదారుపరం న్యాయవాదులు
డోన్
సెల్ 9440859827

పింఛనుదారులకు రూ.103.70 కోట్ల పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు: ఎన్టీఆర్ భరోసా పింఛన్‌లు పథకం కింద మే మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 37 వేల 828 మంది పింఛన్‌ల్ లబ్ధిదారులకు రూ.103.70 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అన్నారు. గురువారం ఉదయం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా కర్నూలు మండలంలోని వెంకయ్యపల్లె గ్రామంలో మాసుంబీ, గౌరమ్మలకు వితంతు పింఛన్‌లు, షేక్ జీలేఖ బీకి వృద్ధాప్య పెన్షన్, వేమన్నకు దివ్యాంగ పింఛన్‌లను వారి ఇంటి వద్దకే వెళ్లి కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారుల యోగ క్షేమాలు అడిగి తెలుసుకొని, సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారు గౌరమ్మకు తనకు సొంత ఇల్లు లేదని, ఇల్లు ఇప్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకొని రాగా ఆమె నుండి ఇంటికి సంబంధించిన దరఖాస్తు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. పెన్షన్లు పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారులతో మంచి ప్రవర్తనతో మెలగాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. పెన్షన్ల పంపిణీ కి సంబంధించి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని కలెక్టర్ సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, డిఆర్డిఎ పిడి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జాతీయ రహదారి 340సీలో పెండింగ్ ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఎన్‌హెచ్ 340సి పిడిని ఆదేశించారు. గురువారం నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్‌హెచ్ 340సి నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల చెక్ పోస్ట్ నుండి గార్గేయపురం వరకు జరుగుతున్న ఎన్‌హెచ్ 340 సికి సంబంధించి ఎల్లమ్మ దేవాలయం, మిలిటరీ కాలనీ, గార్గేయపురం చెరువు వద్ద పనులు పెండింగ్ ఉన్నాయన్నారు. భూసేకరణ పూర్తి చేసి స్వాధీనం చేసి, నెల రోజులైనా ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ ఎన్హెచ్ అధికారులను ప్రశ్నించారు. కాంట్రాక్టర్లను పిలిపించి వారితో మాట్లాడి పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్‌హెచ్ 340 ఆపరేషనల్ మెయింటెనెన్స్ సెంటర్‌లో నిర్వహిస్తున్న సీసీ కెమెరాల నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. జాతీయ రహదారుల్లో వాహనాల కదలికలు, ప్రమాదాలు జరిగినపుడు సీసీ కెమెరాల పనితీరు తదితర విషయాలను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ 340సి పిడి పద్మజ, ఎన్‌హెచ్ ఆర్ అండ్ బీ ఈఈ శంకర్ రెడ్డి, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు మండల తహసీల్దార్ రమేష్ బాబు, నేషనల్ హై వే స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీతా బాయి పాల్గొన్నారు.

పసి బాలుడి ప్రాణం బలి తీసుకున్న స్విమ్మింగ్ పూల్

విశాలాంధ్ర - ఆదోని రూరల్: మండల పరిధిలోని ఇస్వి గ్రామ సమీపాన మాధవరం రహదారి ఓల్డ్ బ్రిడ్జి డోనల్‌లో ఉన్న ఈడెన్ గార్డెన్ స్విమ్మింగ్ పూల్ ప్రిన్స్(6) అను విద్యార్థి ప్రాణాన్ని బలి తీసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. రాబడిన సమాచారం మేరకు ఇంద్ర నగర్ కాలనీకి చెందిన రవి వేసవి సెలవులు కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి ఈడెన్ గార్డెన్ స్విమ్మింగ్ పూల్‌కి వెళ్లాడు. ప్రమాదవశాత్తు పిల్లవాడు స్విమ్మింగ్ ఫుల్‌లకి దూకినట్లు గమనించిన తండ్రి తక్షణమే స్పందించి బాలుడుని బయటకు తీసి ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందినట్లు తెలిసింది. పెద్ద కుమారుడు కలెదుటే విగత జీవిగా చెందడం తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి.

ఎస్సైగా శ్రీనివాసులు బాధ్యతలు

విశాలాంధ్ర -చిప్పగిరి: ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి సబ్ ఇన్స్పెక్టర్ గా ఏపీ శ్రీనివాసులు పదవి బాధ్యతలు చేపట్టారు. గురువారం చిప్పగిరి సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సతీష్ కుమార్ జిల్లా కేంద్రమైన కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ కావడంతో కోడుమూరు సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఏపీ శ్రీనివాసులు చిప్పగిరికి బదిలీ కావడంతో గురువారం పగిరి పోలీస్ స్టేషన్ నందు బాధ్యతలు చేపట్టడం జరిగింది.

ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - నందవరం: ఇల్లు స్థలాలు లేని అర్హులైన ప్రతి ఒక్కరూ ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ కె.శ్రీనివాసులు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామములో మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు మంజూరు చేయుటకు గాను, ఇదివరకు గృహ నిర్మాణం, ఇళ్ల స్థలాలు లబ్ధి పొందని వారు, ప్రస్తుతం ఇంటి స్థలము పొందుటకు అర్హత కలిగియున్న వారు సంబందిత దృవ పత్రములతో గ్రామ సచివా లయం ఇళ్ల స్థలాల కొరకు దరఖాస్తు చేసుకోలన్నారు. మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తులు పరిశీలించి అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయుటకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీలు శశిధర స్వామి, మహేష్, ఆర్ఐ సుబ్బారెడ్డి మండల సర్వేయర్ అక్బర్ బాషా పాల్గొన్నారు.

మే డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : మే డే సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ గురువారం ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ఉత్సవాలను న్యాయ సేవ సదన్ నందు ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ఎన్ఎఎల్ఎస్ఏ పథకం, 2015 మరియు రాజ్యాంగం కల్పించిన చట్టాలను గురించి అవగాహన కల్పించారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివరావు మాట్లాడుతూ కార్మికులందరూ ఈ-శ్రమ్ కార్డులు పొందవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్స్ శ్రీలక్ష్మి, కేశన్న, ప్రసాద్, దుకాణ కార్మికులు, ఆటో, హమాలీ, బిల్డింగ్ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ ఆపివేయాలి

- మావోయిస్టులపై బేషరత్‌గా చర్చలు జరపాలి
- 5న శాంతి ర్యాలీ, శాంతి చర్చల కమిటి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్రప్రభుత్వం మవోయిస్టుల లక్ష్యంగా, ఆదివాసీయులపై జరుగుతున్న దమనకాండ ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని శాంతిచర్చల కమిటి కోరింది. గురువారం సీఆర్ భవన్‌లో సీపీఐ నగర కార్యదర్శి పి.రామ కృష్ణారెడ్డి అధ్యక్షతన శాంతిచర్చల కమిటి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం దమన కాండ చేస్తుందన్నారు. ఈ దాడుల్లో అనేక మంది ఆదివాసీయులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. దండకారణ్యంలో పెద్దఎత్తున భద్రతా బలగాలు మోహరించడం వలన ఆదివాసీయులు క్షణంక్షణం భయాందోళనకు గురై అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అటవిలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఇలాంటి దాడులకు పూను కుంటున్నారని తెలిపారు. మవోయిస్టులు శాంతి చర్చలకు ముందుకు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోకుండా పెద్దఎత్తున కర్రెగుట్టల చుట్టు మోహరించడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలకు అంగీకరించి చర్చలు జరపాలని కోరారు. ప్రజాస్వామ్య వాదులు, మేధావులు ఇందుకు చర్చలకు మద్దతు ఇవ్వాలన్నారు. ఈనెల 5వ తేదిన కర్నూలు నగరలో శాంతి చర్చల కమిటీ ఆద్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ప్రజాస్వామ్య వాధులు, మేధావులు ఈ శాంతి ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, సీఎల్‌సీ జిల్లా కార్యదర్శి ఎస్.అల్లాబకాష్, విరసం నాయకులు పాణి,

డీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం ఏసేపు, ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాథం, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె లెనిన్‌బాబు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, రైతుకూలీ సంఘం నాయకులు సుంకన్న, సీపీఎం నగర నాయకులు రాముడు, రాజశేఖర్, రాజాసాగర్, రచయిత నాగేశ్వర ఆచారి తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు పురాణ కథలు

విశాలాంధ్ర - పెద్దకదబూరు: మండల కేంద్రంలోని స్థానిక గ్రంథాలయం నందు సమ్మర్ ఓరియెంటేషన్ కార్యక్రమంలో భాగంగా గురువారం గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు కేశవరెడ్డిచే పిల్లలకు పురాణ కథలను చెప్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి భాండాగారాలు అని కొనియాడారు. విద్యార్థులు సెలవు రోజుల్లో గ్రంథాలయానికి వచ్చి పుస్తక పఠనం చేయాలని, తద్వారా విజ్ఞానం పెంపొందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పిల్లలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం సాధ్యం

విశాలాంధ్ర- గూడూరు: కూటమి ప్రభుత్వంతోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని టీడీపీ మండల కన్వీనర్ జె.సురేష్ అన్నారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని కె.నాగలాపురంలో లబ్ధిదారులకు టీడీపీ నేతలు అధికారులచే పింఛన్లు పంపిణీ చేయించారు. ఈ సందర్భంగా జె.సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు కూడా వేగవంతంగా అమలవుతున్నాయని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఆయా గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపాల్ రెడ్డి, తిరుపాలు ఎర్రమల, సురేంద్ర ప్రతాపు, యుగంధర్, అల్లిపీర, అయ్యన్న, దేవరాజు, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : కల్లూరు అర్బన్ ప్రాంతంలో అభివృద్ధి పనులను వేగవంతం చేసినట్లు పాణ్యం నియోజకవర్గ శాసనసభ్యులు గౌరు చరితరెడ్డి అన్నారు. గురువారం 37వ వార్డు ఆదిత్య నగర్ నందు రూ.49.90 లక్షలతో సిసి రహదారి, 34వ వార్డు గీత నగర్ నందు రూ.9.90 లక్షలతో మురుగు కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే, కమిషనర్ యస్.రవీంద్ర బాబు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కల్లూరు అర్బన్ పరిధిలో రూ.8 కోట్ల విలువ గల అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయని, ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ప్రాధాన్యత క్రమంలో పనులకు ప్రాధాన్యం ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో మౌలిక సదుపాయాలు, తాగునీటి సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఎస్ఈ రాజశేఖర్, ఎంఈ శేషసాయి, డిఈఈ క్రిష్ణలత, ట్రైనీ ఏఈ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కోసమే అహర్నిశలు కృషి

విశాలాంధ్ర - ఆదోని రూరల్: రానున్న రోజుల్లో ఆదోని నియోజక వర్గానికి మంచి రోజులు రానున్నాయని, అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తామని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర విద్యా, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామ నాయుడులను సెక్రటేరియట్లో గౌరవప్రదంగా కలిసి ఆదోని నియోజకవర్గంలో సమస్యలను క్లుప్తంగా వివరించినట్లు సూరం భాస్కర్ రెడ్డి గురువారం మీడియాకు తెలిపారు. పార్టీ అధినేతలు సూరం భాస్కర్ రెడ్డిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆదోని నియోజకవర్గ సమస్యల పట్ల సుదీర్ఘంగా చర్చించినట్లు టీడీపీ కార్యకర్తల్లో చర్చ జరుగుతుంది. ఆయనతోపాటు రామచంద్ర, గోపాల్ రెడ్డి పలువురు ఉన్నారు.

కిషోరి వికాసం బాలికలకు ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు కిషోరి వికాసం బాలికలకు వేసవిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చుటకు శ్రీకారం చుట్టినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా మహేశ్వరి తెలిపారు. గురువారం ఐసిడిఎస్ కార్యాలయంలో ఆమె మీడియాతో మాటాడారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, మనోబు నిబ్బరం, జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు 12 విధానాలపై శిక్షణలు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నేటి నుంచి మొదలుకొని జూన్ 10వ వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఐదు మంది బాలికలతో కూడిన కమిటీతొ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కమిటీలో మహిళా సంక్షేమ కార్యదర్శి కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్, సచివాలయ ఏఎన్ఎం, ఆశా కార్యకర్త గ్రామంలో వివోఏ మున్సిపాలిటీలో వీళ్ళందరూ కలిసి ప్రభుత్వం నిర్మించిన క్యాలెండర్ ప్రకారం మహిళలకు తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 11 నుంచి 18 సంవత్సరాలు వయస్సు గల మహిళలను గుర్తించాలని సూచించారు. పాఠశాలకు వెళుతున్న మహిళలందరూ ఒక గ్రూపు గా ఉంటారని, పాఠశాలను మానేసిన మహిళలను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి శిక్షణ తేదీలను ప్రకటించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన మహిళలు వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ సర్కార్

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని, కార్మికులు ఎంతోకాలం పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలను రద్దుచేయడం దుర్మార్గమని సీపీఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప అన్నారు. గురువారం 139వ మేడే సందర్భంగా వాడవాడల ఎర్రజెండాలను ఎగుర వేశారు. ఏఐటీయూసీ ఆద్వర్యంలో రైల్వేస్టేషన్ నుండి ఎస్వీ కాంప్లెక్స్ మీదుగా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం వరకు బారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏఐటీయూసీ కార్యాలయం వద్ద మునెప్ప ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్‌లు, రామాంజి పాల్గొన్నారు. అంతకు ముందు సీఆర్ భవన్ వద్ద సీపీఐ జిల్లా బి.గిడ్డయ్య జెండా ఆవిష్కరించగా, ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి, నగర సహాయకార్యదర్శి శ్రీనివాసరావు, ఏపీ మహిళా సమాఖ్యజిల్లాఅధ్యక్ష కార్యదర్శులు, గిడ్డమ్మ,

శ్రావణి, నగర అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్రమ్మ, భారతి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి జిల్లాకార్యదర్శి నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. కర్నూలు నగరంలోని నంద్యాల చెక్‌పోస్టు, సీ క్యాంప్, రైల్వే స్టేషన్, ఆర్టీసీ, విద్యుత్, ఓల్డ్ బస్టాండ్, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, ఏ క్యాంప్, కేసీ కెనాల్ లాంటి సుమారు 40 అడ్డాల్లో ఏఐటీయూసీ పతాకాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో ఏఐటీయూసీ నాయకులు ఈశ్వర్, క్రిష్టారెడ్డి, రాము, పులగం మద్దిలేటి, జయరాంరెడ్డి, నల్లన్న, రమిజా, చౌడేశ్వరీ, పురుషోత్తం, రాధిక, భాగ్య, సుజాత తదితరులు పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు డప్పు చప్పుళ్లు, గేయాలతో అలరించారు.

విశాలాంధ్ర- పత్తి కొండ: కార్మిక చట్టాల పరిరక్షణకు ఉద్యమాలు చేపడుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి. రామచంద్రయ్య, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య పిలుపు నిచ్చారు. గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 139వ మే డే వేడుకలను పత్తికొండ లో ఘనంగా నిర్వహించారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి పట్టణ పురవీధుల గుండా అంబేద్కర్ సర్కిల్ కూడలి వరకు భారీ కార్మిక ప్రదర్శన చేపట్టారు. సిపిఐ ఆఫీస్ ఎదురుగా ఏఐటియుసి పతాకాన్ని ఎన్. కృష్ణయ్య ఆవిష్కరించగా, అంబేద్కర్ సర్కిల్ కూడలిలో ఏఐటియుసి పతాకాన్ని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు కాంతమ్మ ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ కూడలిలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన జరిగిన బహిరంగ సభను జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి రంగన్న, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి.రాజా సాహెబ్, కారుమంచి, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, పెద్ద ఈరన్న, ఏఐటీయూసీ నాయకులు మాదన్న, రాజప్ప, గుండు బాషలు పాల్గొన్నారు.

ఆలూరులో..

ఆదోనిలో..

ఆస్పరిలో..

నందవరంలో..

పెద్ద కదబూరులో..

గోనెగండ్లలో..

ఎమ్మిగనూరులో..

చిప్పగిరిలో..

హొళగుందలో..

తుగ్గలిలో..

వెల్దుర్తిలో..

మంత్రాలయంలో..

కోడుమూరులో..

కర్నూలు సీఆర్ భవన్‌లో..

ఓర్వకల్లులో..

నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ: నగరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, అవి లోపిస్తే సంబంధిత అధికారులదే బాధ్యత అని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. గురువారం ఆయన కొత్తపేటలో నూతనంగా నిర్మించిన మురుగు కాలువలను పరిశీలించారు. అంతకన్నా ముందు ఓల్డ్ కంట్రోల్ రూమ్, పెద్దపడఖాన, అంబేద్కర్ సర్కిల్ ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో మొత్తం రూ.44.47 కోట్లతో 330 రకాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, అందులో కొన్ని పూర్తికాగా, మిగిలినవి వివిధ దశలో ఉన్నాయన్నారు. ఈ పనులన్నీ పక్కా నాణ్యత ప్రమాణాలతో చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈ సత్యనారాయణ, డిఈ గంగాధర్, శానిటేషన్ ఇంస్పెక్టర్ మునిస్వామి పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 02, మే 2025

నీట్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జిల్లాలో మే 4న నీట్ యూజీ- 2025 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నీట్ యూజీ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై చీఫ్ సూపరింటెండెంట్లు, లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, పోలీస్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16 పరీక్షా కేంద్రాల్లో నీట్ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాలన్నీ కర్నూలు నగరం లోనే ఉన్నాయన్నారు. పరీక్షకు మొత్తం 4466 మంది విద్యార్థులు హాజరవుతారని ఆయన తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు ఆఫ్ లైన్లో విధానంలో పరీక్ష జరుగుతుందని చెప్పారు. ఉదయం 11 గంటల నుంచి విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 1:30 గంటల తరువాత విద్యార్థులను అనుమతించరని తెలిపారు.ప్రతి 4 కేంద్రాలకు ఒక జిల్లా అధికారిని నియమించామని, ఏ ఒక్క చిన్న సంఘటన జరగకుండా పరీక్షలను సజావుగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రానికి ఒక సిఐ లేదా ఎస్ఐ స్థాయి పోలీసు అధికారిని నియమించడం జరిగిందన్నారు. సెంటర్ అబ్జర్వర్‌ను నియమించామన్నారు. చీఫ్ సూపరింటెండెంట్‌లకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 సెక్షన్ విధించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని తహసీల్దార్లు, పోలీసు అధికారులను ఆదేశించారు. కస్టోడియన్ బ్యాంకుకు వచ్చిన పరీక్ష పేపర్లను పోలీసు సహకారంతో తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో వీల్ చైర్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశిం చారు.నగరంలో అభ్యర్థులకు ట్రాఫిక్ వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ బస్సులు తగినన్ని ఏర్పాటు చేయాలని, ట్రిబుల్ ఐటీ డీఎం సెంటరుకు సంబంధించి పైకి వెళ్లేందుకు బస్సులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ షాపులు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే తాగునీటి వసతి, తగిన వెలుతురు ఉండేలా చూసుకోవాలన్నారు..జిల్లా అధికారులు సెంటర్లను విజిట్ చేసి సౌకర్యాలన్నీ ఉన్నాయా లేదా అని పరిశీలించాలన్నారు. నీట్ యూజీ నియమ నిబంధనలను తప్పక పాటించాలన్నారు.

ఆరుసెంట్ల స్థలం విరాళం అందించిన బీసీ ఇందిరా రెడ్డి

విశాలాంధ్ర - బనగానపల్లె: భానుముక్కల వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి సొంత నిధులతో స్థలం కొనుగోలు చేసి ఎండోమెంట్ అధికారి బ్రహ్మానంద రెడ్డికి డాక్యుమెంట్ కాగితాలు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సతీమణి ఇందిరా రెడ్డి అందజేశారు. గురువారం సాయంత్రం పట్టణంలోని భాను ముక్కల వెంకటేశ్వర స్వామి గుడి ప్రాంగణం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ ఇందిరా రెడ్డి మాట్లాడుతూ నూతనంగా నిర్మిస్తున్న వెంకటేశ్వర స్వామి ఆలయం కొరకు అదనంగా ఆరు సెంట్లు స్థలం రూ.50 లక్షలతో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి కొనుగోలు చేసి, నేడు ఆలయం ఆలయం నిర్మాణం కొరకు ఎండోమెంట్ అధికారికి ఉచితంగా అందజేయడం జరిగిందని తెలిపారు. వెంకటేశ్వర స్వామి ఆలయం కొరకు 2014 సంవత్సరం ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బీసీ జనార్ధన్ రెడ్డి రూ.16 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేయగా నేడు వడ్డీతో కలిపి రూ.31 లక్షలు అయిందని తెలిపారు. మరలా నేడు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని గుడి నిర్మాణం కొరకు సహకరించాలని కోరగా 3 కోట్ల 10 లక్షల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. నాలుగో తేదీ ఆదివారం నాడు ఉదయం 6 గంటలకు ఆలయ నిర్మాణం కొరకు భూమి పూజ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. కొన్ని సంవత్సరాలు నుంచి ఆగిపోయిన గుడి నిర్మాణం మరల బీసీ కుటుంబానికి దక్కడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వాణిజ్య విభాగా చైర్మన్ టంగుటూరి సీనయ్య, వేణుగోపాలయ్య, ఎస్ఎస్ఎం, బండారు ప్రకాష్, కాసుల జంగం శెట్టి, డాన్ శీను, గుండా రవికుమార్, భరతుడు, బీసీ మదన్ భూపాల్ రెడ్డి, ఉపాధ్యాయుడు నాగరాజు, పవన్ కుమార్ రెడ్డి, శరత్ కుమార్ రెడ్డి, టిఎస్ఆర్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి బచ్చు భాస్కర్, ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీ అంటే అమరావతి, పోలవరమే కాదు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రాష్ట్ర ప్రభుత్వము ఆంధ్ర ప్రదేశ్ అంటే అమరావతి పోలవరం ఆ సెంటిమెంట్ తోనే పని చేస్తుందని ఏపీ అంటే అందరి ప్రదేశ్ అని రాయలసీమ సాగునీటి సాధన సమితి నాయకులు డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. గురువారం ఒక ప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ జల సంరక్షణ వరదల నివారణ అంటూ ఐదారు వేల కోట్ల రూపాయల నిధులతో అమరావతి, కృష్ణ డెల్టా కేంద్రంగా పనులు చేపట్టారన్నారు. వెనుకబడిన ప్రాంతాల్లో రూ.100 నుంచి 200 కోట్లలతో చేపట్టవలసిన కనీస మరమ్మతులకు కూడా నిధులు లేవంటూ దాటవేస్తున్నారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ త్రాగు, సాగునీటికే విడుదల చేయాలన్నారు. కృష్ణా నది యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని ప్రత్యేక ప్యాకేజీ కడప ఉక్కు జాతీయస్థాయి వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైకోర్టు, రాష్ట్రస్థాయి కార్యాలయాలు రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. తదితర అంశాల సాధనతో రాయలసీమ సమగ్ర అభివృద్ధికి మే నెల 31వ తేదీన సంగమేశ్వరం వద్ద భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు.

కొలతల ప్రకారమే పని చేయాలి

విశాలాంధ్ర - పాములపాడు : ఉపాధి కూలీలు ప్రభుత్వ కొలతల ప్రకారమే పనిచేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు,మండల పరిధిలోని చెలిమిళ్ళ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురువారం ఏపీఓ అలివేలు మంగమ్మతో కలిసి పరిశీలించారు. ముందుగా మస్టర్ వెరిఫికేషన్ చేసి అనంతరం ఆయన ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఉదయం 6 గంటలకు పనిలో ఉండాలని, కొలతల ప్రకారం పనులు చేయాలని ఉపాధి కూలీలకు ఆదేశించడం జరిగింది. ప్రతి ఒక్కరు కూడా రెండు లీటర్ల నీళ్ళ బాటిల్లు వర్క్ సైట్ కు తెచ్చుకోవాలి నీటిని వేడి కాకుండా నీడలోపెట్టుకోవాలని కూలీలకు సూచించడం జరిగింది. ప్రతి ఒక్కరు తలకు ఎండ తగలకుండా తలకు టవల్ కట్టుకొని పనిచేయాలని ప్రతి వేజీసీకరకు కొలతలు ఇవ్వాలని ఎఫ్‌టిఏలకు ఆదేశించడం జరిగింది. వీరి వెంట ఉపాధి కూలీల సిబ్బంది ఉన్నారు.

ఎస్డీపీఐ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల జిల్లా సోషల్ డెమోక్రటిక్ పార్టీ శాఖలో నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా స్థాయి సమావేశంలో పార్టీ ప్రతినిధులు, సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు. నంద్యాల జిల్లా ఎస్డిపిఐ నూతన అధ్యక్షులుగా మణిహారం హనీఫ్ నీ ఎన్నుకోవడం జరిగింది. వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం, ప్రధాన కార్యదర్శి ఏజాస్ హుస్సేన్, అమీర్ ముల్లా, కార్యదర్శులు సుల్తాన్, టీ కరిముల్లా, కోశాధికారి సమీవుల్లాఖాన్, కమిటీ సభ్యులు మెహబూబ్ భాష, ఖాజా హుస్సేన్, షఫీఉల్లా, ఇస్మాయిల్, జాఫర్, అబ్దుల్ రెహమాన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ప్రజాస్వామ్య పద్ధతిలో 13 మంది నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల ద్వారా పార్టీ బలోపేతం కావడంతో పాటు, స్థానిక ప్రజల సమస్యలను సమర్థంగా ప్రాతినిధ్యం వహించేలా చర్యలు చేపట్టాలని నూతన కమిటీ లక్ష్యంగా పెట్టుకుంది. పార్టీ అభివృద్ధి, సామాజిక న్యాయం మరియు సమానత్వ సాధన దిశగా ఈ నూతన నాయకత్వం కృషి చేస్తుందని జిల్లా నాయకత్వం తెలియజేసింది.

అనారోగ్యంతో పెద్దపులి మృతి

విశాలాంధ్ర - కొత్తపల్లి: కొత్తపల్లి మండలంల పరిధిలోని సింగరాజుపల్లె గ్రామ అటవీ సమీప ప్రాంతంలోని గంగిరేవు చెరువు సమీపంలోని గుమ్మడాపురం అటవీ శాఖ బీట్ దేవరసెల ప్రాంతం వద్ద అనారోగ్యంతో పెద్దపులి మృతి చెందినట్లు అటవీ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సాయిబాబా ఫారెస్ట్ రేంజ్ అధికారి పట్టాభి తెలిపారు. గురువారం మండలంలోని సింగరాజుపల్లె గ్రామ శివారులోని గంగిరేవు చెరువు అటవీ ప్రాంతంలో అనారోగ్యంతో మృతిచెందిన పెద్దపులి కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించి అక్కడే ఖననం చేశారు. దాదాపు 20 రోజుల తర్వాత ఈ విషయం తెలియడంతో అటవి శాఖ అధికారులు, సిబ్బంది పెద్దపులి మరణించిన ప్రాంతానికి పరుగులు తీశారు. ఈ విషయం రెండు రోజుల నుండి జరుగుతున్న నల్లమలలో జరిగే విషయాలను అటవీశాఖ అధికారులు గోప్యంగా ఉంచినట్లు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. పెద్దపులి మృతి నేపథ్యంలో అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ సాయిబాబా నెతృత్వంలో అటవీ అధికారులు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. అధికారులు మాత్రం అనారోగ్యంతో మృతి చెందిందని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఒక రెగ్యులర్ డీఎఫ్ఓ సాయి బాబా, ట్రైనీ డీఎఫ్ఓ అబ్దుల్ రావుఫ్ ల సమక్షంలో సంఘటన స్థలం వద్ద పెద్దపులి మృదేహానికి(కళేబరం) అటవీ శాఖ వైద్య సిబ్బందితో పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం పెద్దపులి కళేబరాన్ని అటవీ ప్రాంతంలోని ఖననం చేశారు. సుమారు 30 మంది దాకా అటవీ సిబ్బంది అటవీ ప్రాంతంలోకి ఎవరిని అనుమతించకుండా పెద్దపులి కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేయడం ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పెద్దపులి మృత్యువాత పడి సుమారు 30 రోజులు కావస్తున్న అటవీ ప్రాంతంలో ప్రతినిత్యం ప్రొటెక్షన్ వాచర్ల పర్యవేక్షణలో ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతుంది. కానీ మండలంలో సుమారు 50 మంది పైనే ప్రొటెక్షన్ వాచర్లు ఫారెస్ట్ బీట్, ఫారెస్ట్ సెక్షన్ అధికారుల పర్యవేక్షణలో అనునిత్యం గస్తీకాస్తు అడవిలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూస్తుంటారు. అయితే వీరికి ఈ నెల రోజులలో మృత్యువాత పడ్డ పెద్దపులి కళేబరం తారసపడకపోవడం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఏది ఏమైనప్పటికీ గుట్టుచప్పుడు కాకుండా అటవీ శాఖ అధికారులు పెద్ద పులి కళేబరానికి అటవీ ప్రాంతంలోని పోస్టుమార్టం నిర్వహించి ఖననం చేయడం జరిగింది పలువురు చర్చించుకోవడం విశేషం. పెద్ద గుమ్మడాపురం బీట్ పరిధిలోని అటవీ ప్రాంతంలో అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ కరువైందని చెప్పడానికి వరుస వన్య జీవుల మరణాలే కళ్లకు కట్టినట్టు చూపిస్తున్నాయి. వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ వేసవికాలంలో ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ల సహాయంతో నీటిని తరలించి కుంటలలో పోసి రక్షిస్తున్నామని చెప్పుకోవడమే తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని ప్రజలు కోడై కూర్చున్నారు. వన్య ప్రాణుల సంరక్షణకు ప్రభుత్వం లక్షల్లో ఖర్చు పెడుతుంటే ఈ ప్రాంతంలో మాత్రం వరుసగా వన్యప్రాణులు ఎందుకు మృత్యువాత పడుతున్నాయో అర్థం కాని పరిస్థితి నెలకొంది పలువురు చర్చించుకోవడం విశేషం.

పేద ప్రజల సంక్షేమానికి సీఎం కృషి

విశాలాంధ్ర - జూపాడు బంగ్లా: లబ్దిదారులకు పింఛన్లు పంపిణీ చేస్తున్న సమయంలో వారి కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందని, పేద ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని నందికొట్కు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండలంలోని 80 బనూరు గ్రామంలో గురువారం నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ పింఛన్లను పెంచిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దేనని ఆయన అన్నారు. ప్రతి కుటుంబంలోని అవ్వ తాతలకు పెద్ద కొడుకుల చంద్రబాబు నాయుడు నెల, నెలా ఒకటవ తేదీ న ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తుండడంతో వారి కళ్ళల్లో ఆనందం చూడటమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని, పేదల సంక్షేమానికి ఆయన కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్ కేసిసిడిసి చైర్మన్ పరమేష్ రెడ్డి, అశోక్ రెడ్డి, ఎంపీపీ సువర్ణమ్మ, సర్పంచ్ శ్యామలమ్మ, శేఖర్ గౌడ్, తత్తూరు దేవస్థానం కమిటీ చైర్మన్ మందడి నారాయణ రెడ్డి, రవికుమార్ యాదవ్, రవికాంత్, కృష్ణారెడ్డి, సుధాకర్, వీరారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేసిన గురు రాజా పాఠశాల యాజమాన్యం

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణంలోని స్థానిక శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి సీనియర్ కబడ్డీ క్రీడాకారులకు క్రీడా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మే నెల రెండవ తేదీ నుంచి 4వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా కాకినాడ లో జరిగే బీచ్ కబడి 11వ రాష్ట్రస్థాయి సీనియర్ క్రీడాకారులు క్రీడల్లో కూడా మంచి ప్రావీణ్యం సంపాదించి ఉమ్మడి కర్నూల్, నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను కోరారు. అదే విధంగా శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్, ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నంద్యాల జిల్లా గౌరవ చైర్మన్ పేక్షావలిరెడ్డి గురు రాజా విద్యా సంస్థలు పాఠశాలలో చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎప్పుడు ముందు ఉంటుందని క్రీడాకారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దండే నాగరాజు, కబడ్డీ కోచ్‌లు కిషోర్, రామకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

అమరావతి పునర్నిర్మాణంలో భాగస్వాములవ్వండి

విశాలాంధ - కోవెలకుంట్ల: నేడు ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి పునర్ నిర్మాణ కార్యక్రమాన్ని చేపడుతున్న సందర్భంగా టీడీపీ కార్యకర్తలు అభిమానులతో పాటుగా యావత్ తెలుగు రాష్ట్ర ప్రజలు తమవంతు సంఘీభావంగా ప్రతి ఇంటి నుండి ఒకరు మద్దతు తెలుపుతూ అమరావతికి బయలుదేరి రావాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణా ఒడ్డి పిలుపునిచ్చారు. కోవెలకుంట్ల పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు అందిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఇంటికి చిరునామా ఉన్నట్టుగా ప్రతి రాష్ట్రానికి ఒక రాజధాని అంటూ ఉండాలని, అలా ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించబోతున్న నాయకులు నారా చంద్రబాబు నాయుడు పట్ల ప్రతి ఒక్క తెలుగువారు కృతజ్ఞతను కలిగి ఉండాలి అంటూ కోరారు. అమరావతి పునఃనిర్మాణంలో భాగంగా తనవంతు మద్దతుగా రేపటి కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన బస్సు సౌకర్యాలను వినియోగించుకుని ప్రతి ఇంటి నుండి మద్దతు తెలుపుతూ ప్రజలు అమరావతి తరలి రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

సామాజిక పింఛన్లను పంపిణీ

విశాలాంధ్ర - పెద్దకడ బూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ ప్రతి నెలా పండుగలా కొనసాగుతోంది. గురువారం మంత్రాలయ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ఏసేపు, మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు మునెప్ప, అవ్వా తాతలకు, వితంతువులకు, దివ్యాంగులకు, వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. దేశంలో ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే ఒకటో తేదీన వేతనాలు చెల్లించాలని ప్రతి నెలా ఒకటో తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లు అందజేస్తున్నారని తెలిపారు. టీడీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెలుగోడులో ప్రథమ చికిత్స కేంద్రం

విశాలాంధ్ర - వెలుగోడు : వెలుగోడు పట్టణం నందు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు అంజుమన్ కమిటీ సహకారంతో నంద్యాల విష్ణ హాస్పిటల్ వారిచే ఉచిత ప్రథమ చికిత్స కేంద్రమును ఏర్పాటు చేశారు. వెలుగోడు నందు ప్రతి ఏటా శ్రీమతి రోఖియా బిబి దర్గా ఉరుసు ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. ఈ సంవత్సరం మే 1,2, 3 తేదీలలోన జరిగే రోఖీయాబి దర్గా ఉరుసు నందు ఎలాంటి వైద్య సహకారాలు కావాలన్నా వెంటనే అందుబాటులో ఉండేలా ఉచిత ప్రథమ చికిత్స కేంద్రము ఏర్పాటు చేశారన్నారు. ఈ కేంద్రాన్ని టిడిపి నాయకులు డాక్టర్ జాకీర్ హుస్సేన్,ఖలీల్ సయ్యద్, రసూల్, విష్ణ హాస్పిటల్ యజమాన్య ము ఆర్థోపెడిక్ డాక్టర్ వికాస్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ కృష్ణ సాహితి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ప్రథమ చికిత్స కేంద్రము మూడు రోజులపాటు కొనసాగుతుందని, ఈ ఉచిత వైద్య శిబిరం నందు డాక్టర్లు అందుబాటులో ఉంటారని దగ్గు, జలుబు, జ్వరం, వాంతులు, విరోచనాలు ఎలాంటి ప్రమాదకర సంఘటన జరిగినా వెంటనే ప్రథమ చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు. వెలుగోడు ప్రజలు దీనిని వినియోగించుకోవాలని విష్ణ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వికాస్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు డాక్టర్. జాకీర్, ఖలీల్, సయ్యద్, రసూల్, జలుబుల్లా, షఫీ, రఫీ, పీర్ బాష తదితరులతో పాటు హాస్పిటల్ యాజమాన్యం, జనరల్ మేనేజర్ కరీమ్, సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

కిషోరి వికాసం బాలికలకు ప్రత్యేక శిక్షణ

విశాలాంధ్ర - ఆదోని రూరల్: ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల వరకు కిషోరి వికాసం బాలికలకు వేసవిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చుటకు శ్రీకారం చుట్టినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా మహేశ్వరి తెలి పారు. గురువారం ఐసిడిఎస్ కార్యా లయంలో ఆమె మీడియాతో మాటా్లడారు. మహిళల్లో ఆత్మవిశ్వాసం, ధైర్యం, మనోబు నిబ్బరం, జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు 12 విధానాలపై శిక్షణలు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నేటి నుంచి మొదలుకొని జూన్ 10వ వరకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఐదు మంది బాలికలతో కూడిన కమిటీతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కమిటీలో మహిళా సంక్షేమ కార్యదర్శి కన్వీనర్ గా అంగన్వాడీ టీచర్, సచివాలయ ఏఎన్ఎం, ఆశా కార్యకర్త గ్రామంలో వివోఏ మున్సిపాలిటీలో వీళ్ళందరూ కలిసి ప్రభుత్వం నిర్మించిన క్యాలెండర్ ప్రకారం మహిళలకు తగిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 11 నుంచి 18 సంవత్సరాలు వయస్సు గల మహిళలను గుర్తించాలని సూచించారు. పాఠశాలకు వెళుతున్న మహిళలందరూ ఒక గ్రూపు గా ఉంటారని, పాఠశాలను మానేసిన మహిళలను ఒక గ్రూపుగా ఏర్పాటు చేసి శిక్షణ తేదీలను ప్రకటించడం జరుగుతుందన్నారు. అర్హత కలిగిన మహిళలు వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

ప్రధానమంత్రి మోడీ పాల్గొనే సభకు భారీగా తరలి వెళ్లిన నాయకులు

విశాలాంధ్ర - సి.బెళగల్: నేడు రాష్ట్ర రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి ప్రారంభించేందుకు వస్తున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాల్గొనే సభకు మండల కేంద్రం నుండి అమరావతి రాజధాని సమగ్ర అభివృద్ధికై నేడు రానున్న సందర్భంగా మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ ఆర్టీసి బస్సులో భారీగా తరలి వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో రాష్ట్ర రాజధాని పునః నిర్మాణ ప్రారంభంలో భాగంగా మోదీ సందర్శించి రాష్ట్ర రాజధాని అమరావతి పురోగాభివృద్ధికై నిధుల భారీగా కేటాయింపు చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాజధాని నిర్మాణం పరుగులు తీస్తుందని టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వీరన్న గౌడ్, నాయకులు చిన్న తిమ్మప్ప, పలుకుదొడ్డి రాంభూపాల్ రెడ్డి, బాలాజీ వెంకటేష్, పోలకల్ అమర్, ధనంజయ, గౌస్ బాషా, దూద్ వలి, తిమ్మం దొడ్డి సూరి, తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపరేషన్ కగార్ ఆపివేయాలి

- మావోయిస్టులపై బేషరత్‌గా చర్చలు జరపాలి
- 5న శాంతి ర్యాలీ, శాంతి చర్చల కమిటి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కేంద్రప్రభుత్వం మవోయిస్టుల లక్ష్యంగా, ఆదివాసీయులపై జరుగు తున్న దమనకాండ ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని శాంతిచర్చల కమిటి కోరింది. గురువారం సీఆర్ భవన్‌లో సీపీఐ నగర కార్యదర్శి పి.రామ కృష్ణారెడ్డి అధ్యక్షతన శాంతిచర్చల కమిటి సమావేశం నిర్వహించింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో ప్రభుత్వం దమన కాండ చేస్తుందన్నారు. ఈ దాడుల్లో అనేక మంది ఆదివాసీయులు ప్రాణాలు కోల్పొతు న్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దండకారణ్యంలో పెద్దఎత్తున భద్రతా బలగాలు మోహరించడం వలన ఆదివాసీయులు క్షణంక్షణం భయాందోళనకు గురై అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అటవిలో ఉన్న ఖనిజ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి ఇలాంటి దాడులకు పూనుకుంటున్నారని తెలిపారు. మవోయిస్టులు శాంతి చర్చలకు ముందుకు వచ్చినా ప్రభుత్వం పట్టించుకోకుండా పెద్దఎత్తున కర్రెగుట్టల చుట్టు మోహరించడం దారుణమన్నారు. వెంటనే ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలకు అంగీకరించి చర్చలు జరపాలని కోరారు. ప్రజాస్వామ్య వాదులు, మేధావులు ఇందుకు చర్చలకు మద్దతు ఇవ్వాలన్నారు. ఈనెల 5వ తేదిన కర్నూలు నగరలో శాంతి చర్చల కమిటి ఆద్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ప్రజాస్వామ్య వాధులు, మేధావులు ఈ శాంతి ర్యాలీలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, సీఎల్‌సీ జిల్లా కార్యదర్శి ఎస్.అల్లాబకాష్, విరసం నాయకులు పాణి, డీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం ఏసేపు, ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగన్నాధం, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె లెనిన్‌బాబు,ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప, ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్, రైతుకూలీ సంఘం నాయకులు సుంకన్న, సీపీఎం నగర నాయకులు రాముడు, రాజశేఖర్, రాజాసాగర్, రచయిత నాగేశ్వర ఆచారి తదితరులు పాల్గొన్నారు.